తెలుగు దినపత్రిక
# సూర్య

www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శనివారం | 17 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8

## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో




# బిఆర్ఎస్‌కు గుడ్ బై

## బిఆర్ఎస్ నుండి వీఆర్ఎస్ తీసుకుంటున్న ఉద్యమకారులు

- గతహస్తం నేతలకు గాలం వేస్తున్న కాంగ్రెస్ అధిష్టానం
- అసంతృప్తులే అస్త్రాలుగా ఆపరేషన్ ఘర్వాపసీ
- చరిష్మా ఉన్న నేతలకై జల్లెడ
- ఉటకాయిస్తున్న ఉద్యమ కారులు
- నివురు కప్పిన నిప్పులా..ఆ పరేషాన్ ఆపన్నహస్తం

డోర్నకల్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): సుమారు దశాబ్ద కాలంగా అధికారలేమితో మల్లగుల్లాలు పడుతూ తుదకు అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ పుల్ జోష్ కొనసాగిస్తుంది.ఒక పక్క అసెంబ్లీ సమావేశాల్లో మాటల తూటాలు పేల్చుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానాంశాలుగా చేసుకుని పార్లమెంటు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో ఎన్నికల సమీకరణాలు మారుతున్నాయి.హైకమాండ్ ఆదేశాలతో రంగం లోకి దిగి,ఇతర పార్టీలలో చరిష్మా ఉన్న లీడర్ల కై అధికార కాంగ్రెస్ పార్టీ జల్లెడ పడుతుంది. ఇప్పటికే కొందరు కాంగ్రెస్ తో కలిసినడుస్తున్నారు మిగతా 2లో..

- హస్తం చేతిలో అసంతృప్తుల జాబితా
- బిగిసిన పిడికిలిని విదిలించుకుని చేజారుతున్న నేతలు
- తెగుతున్న ఉద్యమ పేగుబంధాలు
- రాలుతున్న గులాబి రేకులు

## స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

2 లో



## కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

మరిపెడ, ఫిబ్రవరి 16మేజర్ న్యూస్(సూర్య): రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పర్యటించి సందర్శించి పరిశీలించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మరిపెడ లో ఉన్న సెయింట్ ఆగస్టీన్ స్కూల్ లను సందర్శించి కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలు లో చేపట్టవలసిన పనులు, పక్కనే ఉన్న డిగ్రీ కళాశాల ఆవరణ పరిశుభ్రత పనులు,గిరిజన బాలికల వసతి గృహం లోని కంప్యూటర్ హాల్ లలో ఎన్నికల నిబంధన మేరకు చేపట్టవలసిన పనులను అధికారులకు సూచించారు.పనులు వేగవంతంగా చేపట్టాలని రెవెన్యూ, ఇంజనీరింగ్, సర్వే అధికారులను ఆదేశించారు.అనంతరం మరిపెడ లోని సెయింట్ అగస్టీన్ స్కూల్ ను సందర్శించి పరిశీలించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, మహబూబాబాద్ తాసిల్దారు భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం



తాసిల్దారు పవన్ కుమార్, సర్వేయర్ విజయభాస్కర్, డిటి బషీర్, ఆర్.ఐ. కృష్ణ ప్రసాద్, రంజిత్, సందీప్, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తాడువాయి ఫిబ్రవరి 16 మెజర్ న్యూస్ సూర్య: శనివారం మేడారంలో రెవెన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవార్ల గద్దేల ప్రాంగణం, మీడియా పాయింట్,హరిత హోటల్ , ఆర్టీసీ బస్టాండ్,పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ , డి పి ఓ వెంకయ్య ఎమ్మార్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య



హనుమకొండ సూర్య ప్రతి నిధి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ : తెలం గాణ ఫైనాన్స్ కమి షన్ చైర్మన్‌గా మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య నియామిస్తూ శు క్రవారం గవర్నర్ తమి ళి సై సౌందర రాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌తో పాటు సభ్యు లుగా ఎం . రమేష్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, మాలో త్ నెహ్రు నా యక్‌ను నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ చైర్మన్ తో పాటు సభ్యులు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## బిఆర్ఎస్‌కు గుడ్ బై

మొదటి పేజీ తరువాయి..

గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల అసంతృప్త నేతలకు గాలం వేస్తూనే ముందస్తుగా గత హస్తం నేతలకు ఆపరేషన్ ఘర్వాపసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వరుస సంప్రదింపులు, సమావేశాలతో అన్ని జిల్లాల, మండలాలు, గ్రామ స్థాయి ప్రతిపక్ష లీడర్లను సైతం తమ కబంధ హస్తంలో బంధించేందుకు సిద్దమైంది. అధికారం చేజిక్కించుకున్న తర్వాత ఫుల్ జోష్ లో ఉన్న కాంగ్రెస్ అధిష్టానం.పార్టీని బలోపేతం చేస్తూ కేడర్ ను కాపాడుకుంటూ, కెసిఆర్ పదేళ్ల పాలనలో ద్వితీయశ్రేణి లీడర్లను, కార్యకర్తలను పట్టించుకోకపోవడం ప్రధాన విమర్శనాస్త్రంగా చేసుకుని ,దీనికి మరింత ఆజ్యం పోస్తూ ఉధ్యమ పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి ని ,భారత రాష్ట సమితిగా పేరు మార్చడం తో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడం, తెలంగాణ అనే పదం ప్రజల పేగు బంధాన్ని తెంచి వేయడం కొంత బిఆర్ఎస్ పరాభవానికి పరాకాష్టగా మారిన విషయం విదితమే. దీన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ లో ఒత్తిళ్ళు లేకుండా స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందంటూ ఓట్లపరంగా ప్రభావం చూపే వివిధ పార్టీల కీలక నేతలను చేర్చుకునేందుకు వివిధ సమూహాలను ఏర్పాటు చేసి సఫలీకృతం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుంది. ఇప్పటికే ఒక్కరొక్కరూ గా కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు.త్వరలోనే పూర్తిగా గేట్లు ఎత్తివేస్తే గులాబీ కోటరి ఖాళీ అవుతుందని అటు కారుపార్టీ అధిష్టానంలో గుబులు పుట్టిస్తోందని సమాచారం.బిఆర్ ఎస్ అధిష్టానం ముఖ్యనేతలతో వరుస సమావేశాలు నిర్వహించి ధీమా కల్పించేందుకు చేసిన ప్రయత్నంలో సఫలీకృతం కాలేకపోతుంది.కాంగ్రెస్ పార్టీ చాపకింద నీరులా మున్సిపల్ చైర్మన్ల అవిశ్వాస తీర్మానాలకు తెరలేపుతూ బిఆర్ఎస్,బిజేపి పార్టీలలో సీటు పోరుతో డైలమాలో ఉన్న నేతలను టార్గెట్ చేసుకుని వ్యూహం రచిస్తున్నారు. అధికారం చేజిక్కించుకున్న తర్వాత సంక్షేమ పథకాల అమలుకు దృష్టి కేంద్రీకరిస్తూ, పార్టీ తో కలిసి నడిచే నాయ కులను,కొత్తగా చేరిన వారిని సమన్వయం చేయగలిగితే తిరుగులేని రాజకీయ శక్తిగా హస్తం పార్టీ అవతరిస్తుందన టంలో అతిశయోక్తి కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.ఇటు కాంగ్రెస్ అధిష్టానం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుపుకై ఎత్తుకు పై ఎత్తులు వేస్తు అత్యధిక పార్లమెంటు సెగ్మెంట్ లను కైవసం చేసుకునేందుకు దూకుడు మీదున్నట్లు తెలుస్తోంది.

## అగ్రంపహాడు జాతర ఏర్పాట్లు పర్యవేక్షణలో కలెక్టర్



ఆత్మకూర్ ఫిబ్రవరి 16,(సూర్య న్యూస్):ఈ నెల 21నుండి 24 వరకు నాలుగు రోజుల పాటు ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లను శనివారం నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ జాతర పనులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు.జాతర కు వచ్చే భక్తుల కోసం జరుగుతున్న స్నాన ఘట్టాలను,పబ్లిక్ టాయిలెట్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు.జాతర సమీపిస్తున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లు, పనులు చేపడుతున్న వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏవైనా పనులు అసంపూర్తిగా ఉన్నట్లయితే వాటిని శనివారం నాటికి పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమీక్ష సమావేశానికి ముందు అమ్మవార్లను కలెక్టర్ దర్శించుకున్నారు.గ్రామంలోని నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఈవో శేషగిరి, పంచాయతీరాజ్ డిఇ లింగారెడ్డి, ఎస్ఆర్ఎస్పి డిఈ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు గ్రామాలలో పారదర్శకంగా పనిచేయాలి

### చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్

### సర్వసభ్య సమావేశానికి 12 మంది ఎంపీటీసీలకు ఇద్దరే హాజరు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలో అధికారులు పారదర్శకంగా పనిచేయాలని చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాదావత్ విజేందర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావలసిన సర్వసభ్య సమావేశం 12: 30 గంటలకు గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమావేశానికి 12 మంది ఎంపిటిసి సభ్యులకు గాను జల్లి గ్రామ ఎంపిటిసి, ఎంపీపీ బాదావత్ విజేందర్, ఎల్లయ్యగూడెం ఎంపీటీసీ భూక్య రమాబాయి ఇద్దరే హాజరయ్యారు. మిగతా 10 మంది ఎంపీటీసీలు గైర్హజరయ్యారు. దీంతో ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బండి గోవిందరావు అధికారులతో పరిచయ



కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఎంపీపీ విజేందర్ అధికారులనుద్దేశించి మాట్లాడారు. మండలంలోని 31 గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యల పైన స్పెషల్ ఆఫీసర్లు దృష్టి సారించాలన్నారు. ఎప్పటి సమస్యలు అప్పుడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ మాట్లాడారు. ఈనెల 20వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని 1 నుండి 19 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిపోయిన వారికి 27వ తేదీన అందించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫణి కుమార్, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, మండల విద్యాశాఖ అధికారాణి రత్నమాల, ఏపిఎం ముక్కెర ఈశ్వరయ్య, ఏపీవో అరుణ, మిషన్ భగీరథ డిఈ ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సత్యనారాయణ స్వామి, వర్క్ ఇన్స్పెక్టర్ రఘు, మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, హార్టికల్చర్ అధికారిని జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంజుల, రాధ, చెన్నారావుపేట పశువైద్యాధికారి మంజిలాల్, ఇరిగేషన్ ఏఈ సురేష్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్టు రజిత, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

### మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్

### వాగుల శివారులో ఇసుక అక్రమ రవాణా జరగకుండా జెసిబితో గుంతలు

### వినూత్న రీతికి శ్రీకారం చుట్టిన ఎస్ఐ మాధవ్ గౌడ్‌కు అభినందనల వెల్లువ

మొగుళ్లపల్లి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని వాగుల నుండి ఇసుక అక్రమ రవాణా జరగకుండా మొగుళ్లపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్





అడ్డుకట్ట వేశారు. మండలంలోని వేములపల్లి గ్రామ శివారులోని గల గునకపల్లి, ఇస్సిపేట గ్రామ శివారులోని వాగొడ్డుపల్లి వాగుల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ గుర్తించారు. దీంతో శుక్రవారం ఆ వాగుల శివారుల నుండి అక్రమంగా ఇసుక తరలకుండా జెసిబి సహాయంతో వాగుల చుట్టూ గుంతలు తీయించారు. కాగా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ వినూత్న రీతికి శ్రీకారం చుట్టడంతో ఆయనకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ మాట్లాడారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మొగుళ్ళపల్లి ఎంపీడీవోగా టి జయశ్రీ

మర్యాదపూర్వకంగా కలిసిన మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: మొగుళ్ళపల్లి ఎంపీడీవోగా టి జయశ్రీ నూతనంగా బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కృష్ణవేణి వరంగల్ జిల్లా గీసుకొండకు బదిలీ కాగా.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎంపీడీవోగా పనిచేసిన టి జయశ్రీ మొగుళ్ళపల్లికి ఎంపీడీవోగా బదిలీపై వచ్చి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి..పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చర్చిలో ప్రార్థన చేస్తున్న వారిపై దాడులు చేయడం హేయమైన చర్య

### పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి

కేసముద్రం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ లో గల అగాపే ఫుల్ గాస్పెల్ చర్చ్ లో శుక్రవారం కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు అధ్యక్షతన క్రైస్తవ నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి హాజరై మాట్లాడుతూ..13 ఫిబ్రవరి 2024 రోజున రాత్రి రంగారెడ్డి జిల్లాలోని శంకర్ పల్లి లో గల మెథడిస్ట్ చర్చిలో దాదాపు 200 మంది మతోన్మాద గుండాలు చర్చి తలుపులు బద్దలు చేసి అక్రమంగా ప్రవేశించి,నినాదాలు చేస్తూ అక్కడ ప్రార్థన చేస్తున్న మహిళలు, చిన్నపిల్లలు , వికలాంగులు, వృద్ధులపై ఇనుప రాడ్ లు, కర్రలతోను విచక్షణా రహితంగా దాడి చేయడం వల్ల 16 మందికి గాయాలయ్యాయని,వారికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్ళారని, వారి పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా మేనూర్ లో సేవ చేస్తున్న పాస్టర్ కమలాకర్ కారు అద్దాలను ధ్వంసం చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యంలో జరుగటం చాలా బాధ కలిగిస్తుందని,మైనారిటీల పై ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తున్న మతోన్మాద గుండాలను వెంటనే అరెస్టు చేసి మతోన్మాదుల భారి నుండి మైనారిటీలకు రక్షణ కల్పించి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని, మతోన్మాదులను చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించి, మరొకసారి ఇలాంటి చర్యలు జరుగకుండా చూడాలని, బాధితులకు న్యాయం చేయాలని కుమారస్వామి



ప్రభుత్వాన్ని కోరారు. కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అప్పాల పేతురు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్య రాజ్యమని, ఎవరి ఇష్టానుసారమైన మతాన్ని వారు ప్రకటించుకొని అవలంబించుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నదని , దేశంలోని అన్ని మతాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి బ్రతకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలంలో దేవుని సేవ చేస్తున్న దైవజనులు పిల్లి సారంగపాణి, వల్లాల కాశీం నాద్ ,కొండబోయిన రూబెన్ పాల్, కాలేపాక మహేందర్, ఎలుక ప్రభు జీవన్, భానోత్ విక్టర్ పాల్,జకర్యా, మోషే,కే. ఎం. సి. వై. ఎఫ్. అధ్యక్షులు గాడిపెల్లి వెంకట్ కన్నా, గంగారపు శ్రీనివాస్, ఇస్లావత్ రాజు ,మంద ప్రవీణ్, విక్టర్ పాల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు ఫిబ్రవరి 16,(సూర్య న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన బాధ్యతలు స్వీకరించిన సిఐ ఆర్ సంతోష్ ని ఆత్మకూరు మండలం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో జిల్లా నాయకుడు రేవూరి జెలంధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మరి దేవరాజ్, ప్రధాన కార్యదర్శి అలువాల రవి, అయోధ్య, తదితరులు ఉన్నారు.

# నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలి

### రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, గత పది సంవత్సరాలుగా కార్మికులకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని పలు కార్మిక సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా పట్టణంలో బిఆర్టీ యు ,సీఐటీయూ, ఏఐటీ యూసీ( న్యూ)ఏఐఎఫ్టీయూ (న్యూ)ఐఎఫ్టీయు,రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాకాల రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసం పెళ్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేష్, బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, గత పది సంవత్సరాలుగా కార్మికులకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కార్మిక వర్గం దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు.ఈ కోడ్ లు అమల్లోకి వస్తే కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలుకుతుందని సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. 8 గంటల పని విధానం పోయి రోజుకు 12 గంటల పని చేసే విధంగా చట్టంలో సవరణలు తీసుకొస్తుంద ని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టాలని ఆహార మరియు నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో చేస్తున్న రైతాంగ పోరాటంపై జరుగుతున్న పోలీస్ దమన కాండను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం ఐక్యంగా ఉండి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోరబోయిన కుమారస్వామి హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి



లక్ష్మీనారాయణ హమాలి జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్ కందికొండ రాజు, హమాలి నాయకులు మల్లయ్య జనార్ధన్ శ్రీను తాపీ సంఘం డివిజన్ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ**

**గ్రామీణ బంద్ కు మద్దతు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ**

కేసముద్ర, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలని పలువురు నాయకులు అన్నారు. ప్రజలు,కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తున్న ధోరణిని నిరసిస్తూ ఫిబ్రవరి 16వ, తేదీన అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ లో భాగంగా శుక్రవారం వివిధ కార్మిక సంఘాలు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్,సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు శివారపు శ్రీధర్, కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి ,సిఐటియు నాయకులు జల్లె జయరాజ్ మాట్లాడుతూ... కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నారని, కాని కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు,వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారి శ్రమను నిలువునా దోపిడి చేస్తుందని విమర్శించారు. భారత్ న్యాయ సంహిత, హిట్ అండ్ రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ లు,ఇల్లు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు.పెరుగుతున్న నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, హమాలీ, కార్మికులు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, సీనియర్ నాయకులు దామరకొండ ప్రవీణ్ కుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య వెంకన్న,మహమ్మద్ అయూబ్ ఖాన్,తరాల వీరేశ్ యాదవ్,తరాల సుధాకర్, బోడ విక్కి, మహమ్మద్ తాజుద్దీన్, గోపాల్ రెడ్డి, సుధాకర్, ప్రభ రాణి,ఎండీ అలీం, ఎలెందర్, అగే చిన్న వెంకన్న,జల్లెంపల్లి శ్రీను, ఉప్పునూతల శ్రీను, ఆశా వర్కర్లు,అంగన్ వాడీ టీచర్స్,గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ కార్మిక, రైతు కూలీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.







## అసెంబ్లీలో పేట సమస్యలను లేవనెత్తిన ఎమ్మెల్యే దొంతి

**పరిష్కరిస్తామన్నా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి**



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య): ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పలు సమస్యలను ప్రస్తావించారు.2000 నుంచి 2004 సంవత్సర కాలం లో పోడు భూముల రైతులకు హక్కు పత్రాలు ఇచ్చామని, అప్పట్లో బావులు, బోర్లు వేసుకొని వ్యవసాయం చేశారని, ప్రస్తు తం సంభందిత అటవీ అధికారులు వర్ష ధారం పైనే పండిం చుకోవాలి అంటూ పోడు రైతు లను ఇబ్బంది పెడుతున్నారని, గతం లో అయితే ఏ విధంగా పంటలు పండించుకున్నారో అదే విధంగా చేసుకోవాలని, అటు వైపు వెళ్లకుండా సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దొంతి కోరారు.అదే విధంగా మిషన్ భగీరథ పైపు లైన్ డోర్నకల్, మహబూబాబాద్ నుంచి నియోజకవర్గంలోకి నీళ్లు వస్తుంటాయని ఈ క్రమంలో ఖానాపూర్ మండల కేంద్రం లో లీకేజి కావడం తో నర్సంపేట పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. గతంలో కట్టిన ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ లు ఆచరణ లో లేవని వాటిని అందుబాటులోకి తేవాలని గ్రిడ్ వాళ్ళతో మాట్లాడితే సుమారు 5-6 కోట్ల నిధులు కేటాయిస్తే ఎండ కాలం లో నైనా పట్టణంలోని 60 వేల జనాభా కు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారని కాబట్టి నా నియోజకవర్గానికి ఆ నిధులు కేటాయించాలని కోరగా దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి పోడు రైతు లపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని, అలాగే ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ సమస్య పై సంభందిత అధికారులతో చర్చించి 5-10 కోట్లు అయినా సరే నర్సంపేట ప్రజల కోరిక నెరవేర్చేస్తామని మంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి కి హామీ ఇచ్చారు.



## అరెస్టు చేసిన సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులను కోర్టులో హాజరుపరచాలి

కేసముద్రం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): అరెస్టు చేసిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్, వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోవన్న, పుల్లన్న తదితరులను వెంటనే కోర్టులో హాజరు పర్చాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేసముద్రం, తొర్రూరు కమిటీ కార్యదర్శి శివారపు శ్రీధర్, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు బట్ట మేకల రాజు,టౌన్ అధ్యక్షులు సకినాల ఐలయ్య, మహంకాళి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివారపు శ్రీధర్ మాట్లాడుతూ...14 ఫిబ్రవరి 2024వ తేదీ సాయంత్రం ఖమ్మం నుండి వస్తున్న కామ్రేడ్స్ అశోక్, గోవన్నలను పోలీసులు అరెస్ట్ చేశారని,వారితో పాటు కామ్రేడ్స్ మదార్, సురేష్ లను సైతం పోలీసులు అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ వారిని ఇంతవరకు అరెస్టు చూపించలేదని అన్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్నను 15వ తేదీ అర్ధరాత్రి మూడు గంటలకు పోలీసులు మిర్యాలపెంటలో ఆయన ఇంటివద్ద అదుపులోకి తీసుకున్నారని,గూడూరు మండలంలో కామ్రేడ్ జోగా రణధీర్ ను,బయ్యారం మండలం కొత్తగూడెంలో భాస్కర్ ను పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ ఆరోపించారు. కామ్రేడ్స్ అశోక్, గోవన్నలను పోలీసులు అరెస్టు చేసి రెండు రోజులు గడుస్తున్నా ఇంతవరకు కోర్టు ముందు హాజరు పరచలేదని, వారికి ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే కోర్టుకు హాజరు పరచాలని శివారపు శ్రీధర్,బట్టు నాగేశ్వరరావు, బట్ట మేకల రాజు,సకినాల ఐలయ్య డిమాండ్ చేశారు.అదే విధంగా పోలీసులు అదుపులోకి తీసుకున్న కామ్రేడ్స్ పుల్లన్న, జోగా రణధీర్, భాస్కర్లను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

## ఎలికేశ్వరంలో సీతా రాముల కళ్యాణం




మహాదేవపూర్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో శుక్రవారం సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో శ్రీ సీతారామచంద్రస్వామి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో స్వామివారి ప్రియ శిష్యులు వరుణ్ అర్చిత్ ప్రహ్లాదాచార్యులు ఆధ్వర్యంలో ఆదిత్య హృదయ పారాయణం హోమం జరిపారు.10.30నిమిషాలకు శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం నిర్వహించారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో విగ్రహ దాతలు ఓరుగంటి శ్రీనివాస్ విజయరాణి వికాస తరంగిని సభ్యులు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## సూర్య నారాయణ స్వామి వారి రథ సప్తమి పూజలు

కాళేశ్వరం ఫిబ్రవరి: 16 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదే వపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ ఆలయం మైన శ్రీ సూర్య నారా యణ స్వామి వారి ఆలయంలో రథ సప్తమి సందర్భముగా ఆలయంలో సూర్య నారాయణ స్వామి వారికి అర్చకులు వేదపండితులు ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సూరింటెండెంట్ శ్రీనివాస్ కాళేశ్వరం ఎస్ ఐ భవాని సేన్ కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య శ్యాం సుందర్ దేవ్వా సిబ్బంది భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# కార్మికవిధానాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన




పర్వతగిరి (ఫిబ్రవరి 16) సూర్య న్యూస్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మిక చట్టాల 4 కోడ్ లుగా విభజన రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, మోదీ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకుబ్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వటం లేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో రోజు కూలి రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకానికి ప్రతి ఏటా నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పరిధినాన్ని 12 గంటలకు పెంచటం సరికాదన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, యువత, ఉద్యోగ, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు బిజెపి అవలంబిస్తూ.. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతోందన్నారు. ధరలు, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు పెరిగాయన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతం, దేశభక్తి పేరుతో, ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని తిరగబడి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్, రైతు సంఘం మండల కన్వీనర్ జంగా మల్లికార్జున్, తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకర కంటి రామచందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రంపే నాగరాజు, బోడ సురేష్, వల్లాల రాజేందర్, మహేందర్ ,రమేష్, కుమార్, రాములు, యాకయ్య, కర్ణాకర్, దయాకర్, రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఒగ్గు మల్ల రాజసాగర్, రజిని బాబు, మౌనిక, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.






## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

మహా ముత్తారం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: ఐటీ ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల, శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండల కేంద్రానికి చెందిన, (గావిడి వెంకయ్య) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం వారి దశదినకర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేసిన జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య. అనంతరం మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగమల దుర్గయ్య,అన్నారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి తాటి లచ్చయ్య గౌడ్, నాయకులు శ్రీపతి శ్రీనివాస్, భైరవేణి లక్ష్మయ్య, దాసరి స్వామి, చిడం రాజయ్య, గట్టి బాపూరావు, తడండ్ల మల్లయ్య, చిడం బక్కయ్యా, శ్రీను, చిడెం మోహన్,మరియు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 ( సూర్య మేజర్ న్యూస్ ): రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని కొత్తకొండ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు.మండలం లోని కొత్తకొండ జిల్లా పరిషత్ పాఠశాల కి చెందిన 10 వ తరగతి కి చెందిన ఎండి. అఫ్రోజ్ , 9 వ తరగతి కి చెందిన ఓ. సాత్విక, వి. సౌజన్య ముగ్గురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఫిబ్రవరి 16 వ తేదీ నుండి 19 వరకు సూర్యాపేట లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలకు హనుమకొండ జిల్లా నుండి ప్రాతినిత్యం వహిస్తారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి. సునీల్ కుమార్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం సునీత రాణి విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటలని విద్యార్థుల కు సూచించారు పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా అభినందనలు తెలిపారు.

# గ్రామీణ బంద్ విజయవంతం

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్

మహా ముత్తారం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో గ్రామీణ బంధు విజయవంతం చేయడానికి శుక్రవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు .కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జాయింట్ ఫ్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఉద్యోగ సంఘాలు అఖిల భారత ఫెడరేషన్లు సంయుక్త కిషన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలో ప్రజా సంఘాలు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆదివాసీ గిరిజన సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో మహా ముత్తారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నుండి స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీలు ఆశలు మధ్యాహ్న భోజన కార్మికులు కార్మికులు కర్షకులు ప్రజలు పాల్గొన్నారు గ్రామీణ బంద్ ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన రాజేందర్ మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన కానీ కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీని నెరవేర్చకుండా ఉద్యోగ కల్పన పడిపోయింది ప్రతి భారతీయుడు అకౌంట్లో 15 లక్షల డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారు.అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చారు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు నిర్ణయించేందుకు అంగీకరించకుండా సమ్మె హక్కును కాలరాస్తున్నారనీ పీఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూగ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గిస్తు ప్రతి వ్యక్తికి 200 రోజుల పని 600 రూపాయల రోజు వారి వేతనం ఇవ్వాలన్న డిమాండ్ ను పట్టించు కోకుండా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలని కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలి ఆదివాసీల హక్కులచట్టం అమలు చేయాలి జాతీయ విద్యా విధానం 2002ను రద్దు చేయాలి. దళిత గిరిజనుల ఆదివాసీలపై దాడులను ఆపాలి సామాజిక న్యాయాన్ని కాపాడాలనిజర్నలిస్టులపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం మానుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు



కార్యక్రమంలో అంగన్వాడి ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ జయప్రద, అంగన్వాడీల మండల అధ్యక్షురాలు బెల్లంకొండ భీమక్క, సెక్టర్ అధ్యక్షురాలు ఆర్. భద్రమ్మ, సిహెచ్. లత, ప్రాజెక్టు లీడర్ పి నిర్మల, చీర్ల మల్లేశ్వరి, అజంతా, సుగుణ, అంగన్వాడి ఆయాలు. మంచినీళ్ల సరోజన, తైనేని లక్ష్మి ,ఎం సారక్క ,ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు దుర్గం సరిత, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ మల్లయ్య ,అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు కర్షకులు ప్రజలు పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేశారు.

# సమ్మక్క సారక్కల పోస్టర్ ఆవిష్కరణ



భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 ( సూర్య మేజర్ న్యూస్): కొత్తకొండ ,ముల్కనూర్ సమ్మక్క సారక్కల బ్రహ్మోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈనెల ఈ నెల 21 నుంచి 24 వరకు ముల్కనూర్, కొత్తకొండ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నిర్వాహకులు జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. శుక్రవారం జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. మినీ మేడారంగా పేరుగాంచిన, ముల్కనూర్ జాతరకు 45 ఏండ్ల చరిత్ర ఉంది. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో తల్లుల గద్దెల వద్ద జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఎంపీఓ నాగరాజు, పంచాయతి కార్యదర్శి పూర్ణచందర్, కాంగ్రెస్ నాయ కులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కోడూరి సరోజన, జాతర కమిటీ సభ్యులు మాడు గుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, కొదురుపాక శ్రీనివాస్, కాసగొని లలిత వెంకన్న, కొత్తపల్లి సమ్మయ్య యాదవ్, దొంతరబోయిన రవి, రుద్రాక్ష సాంబమూర్తి, సుతారి రాజ మౌళి, గుడికందుల సమ్మయ్య, పెంటపుర్తి వీరారెడ్డి, జక్కుల ప్రకాశం యాదవ్, గనబోయిన కొమురయ్య, మాచర్ల సదానందం గౌడ్, కొత్తకొండ సమ్మక్క సారక్క చైర్మన్ పూదరి రవీందర్ గౌడ్ , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఎంపీడీవో బండి గోవిందరావు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో బండి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పరిషత్ సూపరిండెంట్ గడ్డం దయాకర్, ఈసీ సిరిమల్లె కిషోర్ కుమార్, పాపయ్యపేట ఫీల్ అసిస్టెంట్ కన్నం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను కలిసిన అధికారులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో బండి గోవిందరావును మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారిని రత్న మాల, ఏపిఎం ముక్కెర ఈశ్వరయ్య, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఉపాధ్యాయులు ఉమాశంకర్, శ్యాంసుందర్, సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, అకౌంటెంట్, పుప్పాల రజిత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వప్న, కంప్యూటర్ ఆపరేటర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఫ్రైడే డ్రైడేగా నిర్వహించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అంబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఫ్రైడే డ్రైడే గా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ఐఎంఏ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ అధ్యక్షతన జిల్లాలోని వైద్యాధికారులకు ఆరోగ్య పర్యవేక్షకులకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు (మేల్ ) కీటక జనత వ్యాధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో కీటక సంబంధిత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధి మరియు చికెన్ గునియా వ్యాధులను అరికట్టడానికి ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చలితో జ్వరం వచ్చిన వెంటనే మలేరియా, రక్త నమూనాలు సేకరించాలని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(సబ్ సెంటర్) లో రాపిడ్ డయాగ్నస్టిక్స్ టెస్ట్ చేయబడినని ఇట్టి వైద్య సేవలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డి ఐ ఓ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ రాంబాబు, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ శ్రవణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, గోపీచంద్, హెల్త్ ఎడ్యుకేటర్, కె.వి.రాజు, పురుషోత్తం, ఫహీముద్దీన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ గేట్లను అందజేసిన ప్రముఖ స్టీల్ కంపెనీ దాత

## జిల్లా ఎస్పీ డా. శబరీష్ కు అందచేసిన ఎం పి ఎల్ బ్రాండింగ్ మేనేజర్ కార్తీక్ గౌడ్



తాడువాయి ఫిబ్రవరి 16 మెజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర సందర్భంగా ప్రముఖ స్టీల్ కంపెనీ దాత మేడారం జాతర సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా, ట్రాఫిక్ నియంత్రణ కొరకు హైదరాబాద్ కి చెందిన ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీ మహాలక్ష్మి ప్రొఫైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆరు లక్షల విలువ చేసే 50 బారికెడ్స్, రెండు లక్షల రూపాయలు విలువ చేసే 3000 హెచ్చరిక బోరడ్స్ ను ములుగు డిస్ట్రిక్ట్ పోలీస్ వారికి కంపెనీ ప్రతినిధి పి. కార్తిక్ గౌడ్, బ్రాండింగ్ మేనేజర్ మేడారం కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ వద్ద అందజేశారు.కంపెనీ సేవలకు ములుగు ఎస్. పి ఎం. పి. ఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్,ములుగు డి ఎస్ పి రవీందర్,పస్రా సి ఐ శంకర్ ఆర్ ఐ సంతోష్,ఎం పి ఖిజ్రిరుఖ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వాల భవిష్యత్తుకు పదవ తరగతి తొలి మెట్టు

## మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి



కేసముద్రం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు 10వ, తరగతి తొలిమెట్టు అని కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. కేసముద్రంఛ విలేజ్ కు చెందిన సొసకండ్ల ఐశ్వర్య పుట్టినరోజు పురస్కరించుకొని ఆమె తల్లిదండ్రులు రామచంద్రారెడ్డి,రాధికలు శుక్రవారం పాఠశాలలోని 32 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, రెండు పెన్నుల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రతి సంవత్సరం వారి కుమార్తె ఐశ్వర్య పుట్టినరోజు పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులకు ఉపకరించే పరికరాలు అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమేష్, నాగమణి, పద్మలత, పార్వతి, జ్యోతి, రామయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

## తొర్రూర్‌లో వామపక్ష కార్మిక రైతు సంఘాల మహాప్రదర్శన

## తొర్రూర్ బస్టాండ్ సెంటర్లో ఎర్రజెండాల సమ్మె పోరుబాట

## కదం తొక్కిన కార్మిక కర్షక రైతు సంఘాలు

తొర్రూర్ ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ ( సూర్య): సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ కార్పొరేట్ మద్దతు విధానాలను వ్యతిరేకించాలని వామపక్ష కార్మిక రైతు సంఘాల నాయకులు అన్నారు. కేంద్ర కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొర్రూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో వామ పక్ష రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ,నుండి ఆంధ్ర బ్యాంక్, మీదుగా బస్టాండ్ ,సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర. విశ్వేశ్వరరావు ,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు .బొల్లం అశోక్ .సిపిఐ ఎంఎల్ ప్రజాపంద. నాయకులు ముంజంపల్లి .వీరన్న, సిపిఐఎంఎల్ .న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్ల. సాయిలు ,స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు .చిన్నాల స్వామి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి ఊడిగం చేస్తూ మతతత్వ విధానాలను అనుసరిస్తూ,, కార్మిక కర్షకులు లక్షలాది కుటుంబాలను బజారు పాలు చేస్తున్న కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగం కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఎద్దేవా చేశారు .మోసపూరిత, నినాదాలు తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది .ఏమీ లేదు. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను నిరసిస్తూ దాదాపు సంవత్సరం పాటు జరిగిన రైతాంగపు పోరాటానికి తల వగ్గిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేయమని హామీ ఇచ్చింది .ఇటువంటి కార్మిక కర్షక వ్యతిరేక




విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కనీస వేతన చట్టం అమలయ్యే వరకు అలాగే రైతాంగం సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐకమత్యంతో పోరాటాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా .అధ్యక్షులు. హోమా బిక్షపతి ,సిఐటియు మండల కన్వీనర్. జమ్ముల శ్రీను, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు తొట్టి హరీష్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు. సోమిరెడ్డి. సాయి మల్లు. ఘనపురం. లక్ష్మణ్. మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.. కొమ్ము .దేవేందర్ ,మంగళపల్లి.. ప్రసాద్ ,వెంకన్న ,రామ్ నరసయ్య ,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు .అను మాన్ల. రేణుక ,శోభ ,అరుణ, శ్రీదేవి, అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ,మండల అధ్యక్షురాలు ,గండి.శైలజ, సాయి లక్ష్మి ,వెంకటలక్ష్మి. మనోధర ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ..షరీఫ్, మంగలపల్లి .మల్లయ్య ఎల్లయ్య వీరన్న వెంకన్న. ప్రభాకర్. స్ఫూర్తి భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గద్దల. అంజయ్య, రామచందర్, మంగళపల్లి .శ్యాంసుందర్, మంగళపల్లి .మధు ,గజ్జి. యాకయ్య మరియు అన్ని రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర ఇవ్వాలి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): రైతులకు మద్దతు ధర ఇవ్వాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా శుక్రవారం పాపయ్యపేట గ్రామంలో కార్మిక జీపు అండ్ ఆటో యూనియన్ ల ఆధ్వర్యంలో బందును జయప్రదం చేయాలని రైతులు కార్మికులు యువకులు అందరూ పాపయ్యపేట సెంటర్‌లో బందుకు మద్దతుగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి, కార్మిక జీపు అండ్ ఆటో యూనియన్ అధ్యక్షులు కన్నం వెంకన్న పాల్గొని మాట్లాడారు. రైతే రాజు రైతు లేనిది రాజ్యం లేదు రైతే దేశానికి వెన్నుముక అని నినాదం మాటలకు పరిమితమైందని అన్నారు. శుక్రవారం దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక మార్కెట్లో జరుగుతున్న దోపిడీ తట్టుకోలేక కుటుంబ భారాలు అప్పులు మోయలేక రైతు జీవితం దుర్భరంగా మారిందన్నారు. ఈ దేశం సుభిక్షంగా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు రైతు యొక్క మద్దతు ధరకై పోరాటం చేయాలని రైతు మంచిగా ఉన్ననాడే దేశం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని లేకపోతే దేశ ప్రజలు అన్నమో రామచంద్రా అని ఏడ్చే రోజులు వస్తాయని అలాంటి రోజులు రాకుండా ఉండాలి అంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ఇవ్వాలని స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోకపోతే రైతుల యొక్క ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదన్నారు. రైతు తలుచుకుంటే ఏదైనా చేయగలరని రైతు ఓపికను పరీక్షించకూడదని రైతుల యొక్క కష్టాన్ని గుర్తించి రైతులకు తగు న్యాయం చేయాలని లేనియెడల రైతులకు మద్దతుగా కార్మిక కర్షక విద్యార్థి మేధావి ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి మద్దతునిస్తారని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక జీపు అండ్ ఆటో యూనియన్ కార్యదర్శి గుర్రం రవి, మాజీ ఉపసర్పంచి మేడి వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బుర్ర సుదర్శన్ గౌడ్, కన్నం చిన్న వెంకన్న, యూనియన్ కార్మికులు, కర్షకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో అధికారులు నిబద్ధత,అంకితభావంతో పనిచేయాలి

### సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశం

### ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్



తాడువాయి ఫిబ్రవరి 16 మేజర్ సూర్య: మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. మేడారం మహా జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మేడారం మహా జాతర పరిధిలో ఎక్కడ ఎక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్టోరల్ ఇంఛార్జి లను సిబ్బందితో మాట్లాడారు.వారికి విధించిన బాధ్యతలు ప్రస్తుతం ఉన్న పరిస్థితులు సెక్టోరల్ ఇన్చార్జిలుగా ఉన్నవారు తెలుసుకొని తిరిగి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితో సమావేశమైనారు. సెక్టోరల్ ఇన్చార్జులుగా నియమించబడిన అధికారులు ప్రస్తుత పరిస్థితులు ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నా యని విషయాలను ప్రాజెక్టు అధికారి అంకిత్ అన్ని సెక్టోరల్ ఇంఛార్జి లు వివరించారు. సూచనలను పరిగణం లోకి తీసుకొని ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన బాధ్యతలను నిర్వర్తించాలని. మహా జాతరకు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారులకు సూచించా రు.జాతర విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా,అన్ని వర్గాల వారు సమన్వ యంతో మహా జాతరను విజయవంతం చేయాలన్నారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జనసముహం లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుం డాలన్నారు. పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలని అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని భక్తులకు సేవాలందించాలన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం ద్విచక్ర వాహనలు 40 అంబులెన్సు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ ) వేణు గోపాల్,ఐటీడీఏ ఏపీవో వసంతరావు , ఎస్ఓ రాజ్ కుమార్, డిడి పోచం,సెక్టోరల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## సఖి సేవల పై అవగాహన కార్యక్రమం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సఖి సేవల పై మండలంలోని ఎల్లాయగూడెం, కోనాపురం గ్రామాలలో అంజలి వివో గ్రూపుల నందు సఖి కేంద్రం సేవలు మహిళా రక్షణ చట్టాలు గృహహింస నిరోధక చట్టం పై అవగాహన కల్పించడం జరిగింది.సఖి కౌన్సిలర్స్ సుధ, నిర్మలలు పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలు, బాలికలు అనేక హింసలకి గురి అవుతున్నారని వేధింపులు ఎదుర్కొనే మహిళకు రక్షణ అందించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సఖి కేంద్రాలను తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని అలాగే మహిళ రక్షణ చట్టాల పైన సఖి కేంద్రంలో అందిస్తున్న సేవలపైన అవగాహనా కల్పించారు. అలాగే మహిళా



హెల్ప్ లైన్ 181, 0879- 3571832 కి కాల్ చెయ్యాలని వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగరాణి, సుజాత, గ్రూప్ సభ్యులు, కాలని మహిళలు, పాల్గొన్నారు.

## మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా ఎదగాలి

### నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్



నర్సింహుల పేట ఫిబ్రవరి 16 సూర్యా మేజర్ న్యూస్: మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా ఎదగాలి నా వార్డు ఏజీఎం చంద్రశేఖర్. శుక్రవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో నాబార్డు వారి ఆర్థిక సహకారంతోనర్సింహుల పేట రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు గత వారం రోజులుగా అవగాహన సదస్సులు నిర్వహించినారు. ఈ సందర్భంగా నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు నైపుణ్యత ఉన్న పనులు, నైపుణ్యత లేకుండా పరిజ్ఞానంతో చేసే పనులు మహిళలు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే వారి యొక్క కుటుంబ ఆర్థిక మెరుగుపడుతుందని , తద్వారా వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని 30 మంది మహిళలకు నాబార్డ్ వారి సహకారంతో నరసింహులపేట ఎస్బిఐ బ్యాంకు సహకారంతో మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని ఎస్బిఐ మేనేజర్ సూచించారు .ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ దిలీప్ కుమార్ పశువైద్యాధికారి వినోద్ మరియు సాయి స్వచ్ఛంద సేవ సంస్థ సీఈవో వెంకన్న మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో పర్శయ్య సంస్థ డైరెక్టర్లు భూక్యా వీరు నాయక్ ,మంచాల శ్రీశైలం , మాజీ ఎంపిటిసి రమేష్ రెడ్డి గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి , దారం వేదయ్య అవీలేని వెంకన్న,బొల్ల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మన్యం గ్రామాలలో సేవా కార్యక్రమాలు



కేసముద్రం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు, బట్టలు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు స్టడీ మెటీరియల్ అందజేశారు. మన్నెంలో మహా ఘనుడు కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని ఆల్లూరి సీతారామ రాజు జిల్లా , అడ్డతీగల మండలం లోని వెల్దురు కొండ,రావులపాడు , పెంకిల్లి పాడు, పత్రిపాలెం , రాగుడెం, ధాన్య పాలెం, మెట్లపాలెం ,బండి వీధి , గ్రామాలలోని మన్యం నిరుపేద ప్రజలకు, వృద్ధులకు, విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ప్రతి నెలా ఒక రోజు ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న, వీరీ కుటుంబాన్ని, స్వచ్ఛంద సేవా కార్యక్రమాన్ని దేవుడు దీవించాలని , మహబూబాద్ జిల్లా కేసముద్రం నుండి వచ్చి ఇలా చేయడం ఆదర్శనీయమని ,ప్రతి ఒక్కరు అలవాటుగా చేసుకోవాలని, తమకున్న దాంట్లో కొంచెం పేదలకు పంచి పెట్టాలని పెద్దాడ యోహాను అన్నారు. స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాకున్న దాంట్లో కొంచెం నిరుపేదలకు సహాయం చేయాలని ఆశతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, దేవుని దయతో భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తామని, అందుకు ప్రజల దీవెనలు దేవుని ఆశీర్వాదాలు మాకు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ రవీందర్ నాయక్, బాల యేసు, విజయ్ కుమార్ ,శైలేష్, మార్క్ దొరబాబు, అరవింద్ ,సాగర్, సామెల్ కింగ్ ,ఇస్ షాక్, జోషువా, దివ్య జాన్, గ్రేసీ, జ్యోతి, రిప్కా తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా

# బయ్యారంలో మానవహారం

### రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే తొలగించాలని చేపట్టిన రాస్తారోకో

### లేదంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్న అఖిలపక్షం

బయ్యారం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, ఈ రోజు ప్రధాన రహదారిపై,మానవ హరంగా ఏర్పడి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మికుల వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ లో భాగంగా అన్ని కార్మిక సంఘాలు పార్టీ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారని అంతేకాకుండా కార్మికులు అనేక సమస్యలపై పోరాటం చేస్తున్నారు కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కార్మిక హక్కులను కాలరాస్తు వారి సంక్షేమానికి ఏ మాత్రం ఉపయోగపడక వారిని శ్రమను నిలువునా దోపిడీ చేస్తుందని విమర్శించారు. భారత్ న్యాయ సంహిత హిట్ రన్ సెక్షన్ 106(1)(2)లని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి మోటర్ వాహన చట్టం 2019ని సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల పిల్లలకి స్కాలర్షిప్ లు, ఇంటి నిర్మాణానికి స్థలాలు, ఆరోగ్య సమస్యలు పరిష్కారం చేయకుండా చట్టాలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను వెంటనే తగ్గించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని,



హమాలీ, కార్మికులు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న ఎలాంటి సమస్యలు పరిష్కరించకుండా రైతంగ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి మతోన్మాదంతో ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతుందని, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో అఖిలపక్షం పార్టీల రైతు కూలీ సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో

## మాక్ పోలింగ్‌ను నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లాకు సంబంధించిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ శుక్రవారం ముగిసింది.రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంల గోదాం వద్ద ఈనెల 5వ తేదీ నుండి ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ ప్రారంభమై శుక్రవారం పూర్తయింది.కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల గోదాం వద్ద ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ అనంతరం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ ను నిర్వహించారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టిన మాక్ పోలింగ్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. మాక్ పోలింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ వాటి వివరాలను ఆర్డీఓ వాసుచంద్రను, అధికారులను అడిగి తెలుసుకున్నారు.మాక్ పోలింగ్ లో నిష్పత్తి ప్రకారం 500 ఓట్లకు గాను 20 ఈవీఎంలను, వెయ్యి ఓట్లకు గాను 20 ఈవీఎంలను, 1200 ఓట్లకు గాను 12 ఈవీఎంలను, మొత్తంగా మాక్ పోలింగ్ లో 52 ఈవీఎంలను వినియోగించారు. ఈ సందర్భంగా మాక్ పోలింగ్ లో హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓట్లు వేయించారు. మాక్ పోలింగ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ రిజల్ట్, వివి ప్యాట్ల స్లిప్పులను లెక్కించి సరి సమానంగా ఉన్నాయని అధికారులు నిర్ధారించారు. మాక్ పోల్, లెక్కింపు , సరైన నిర్ధారణ అనంతరం సాయంత్రం ఈవీఎంలను పోలీస్ భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తరలించి కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీఓ వాసుచంద్ర సమక్షంలో అధికారులు సీల్ వేశారు.వరంగల్ జిల్లాకు సంబంధించి వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట పశ్చిమ నియోజకవర్గాలలోని ఎఫ్.ఎల్. సి ప్రక్రియలో 1848 బ్యాలెట్ యూనిట్లు, 1019 కంట్రోల్ యూనిట్లు, 1212 వివి ప్యాట్లను ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ధ్రువీకరించింది.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, రమేష్, ఎన్నికల పర్యవేక్షకులు రమేష్, నాయబ్ తహశీల్దార్లు రంజిత్ కుమార్, హనీఫ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, దాసరి రాజేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, యాదగిరి, ఫాయాజ్,అనిల్ కుమార్, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మవారి పేట జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయండి

### బల్దియా ఇన్చార్జి కమిషనర్ రాధిక గుప్తా

వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ (సూర్య)అమ్మవారిపేట జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా ఇన్చార్జ్ కమిషనర్ రాధిక గుప్తా ఆదేశించారు. బల్దియా పరిధి 44 వ డివిజన్ అమ్మవారిపేట లోని సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఈనెల 21 నుండి జాతర జరగనున్న నేపద్యం లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చేయాల్సిన ఏర్పాట్ల కోసం శుక్రవారం హన్మకొండ అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, బల్దియా ఉన్నతాధికారులు, హన్మకొండ జిల్లా అధికార యంత్రాంగం తో కలిసి పాల్గొన్న ఇంచార్జీ కమీషనర్ సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, బల్దియా అదనపు కమిషన్ అనిసుర్ రషీద్, ఆర్ డి ఓ రమేష్ , సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఖాజీపేట తహశీల్దార్ బావు సింగ్, ఈ ఈ సంజయ్ కుమార్, డి ఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ విజయలక్ష్మికి ఘన సన్మానం

టేకుమట్ల ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన తహసిల్దార్ ల బదిలీలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలానికి నూతన తహశీల్దారు కనుమల్ల విజయలక్ష్మి విధుల్లో చేరగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పంతంగి భాస్కర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, వెల్లంపల్లి మాజీ ఉప సర్పంచ్ కూర



వెంకట రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లింగంపల్లి కిరణ్ రావు, శ్రీపతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

### మొలుగూరితో పాటు మాజీ ఎంపిపి పావుశెట్టి సుకన్య చేరిక



పరకాల, ఫిబ్రవరి 16, సూర్య న్యూస్: పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శుక్రవారం గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు పరకాల మాజీ ఎంపిపి పావుశెట్టి సుకన్య , బిజేపి నాయకులు దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, దేవు శ్రీనులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యేగా, పరకాల సర్పంచ్‌గా, వరంగల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్‌గా మొలుగూరి బిక్షపతి పని చేశారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమ కారుడు, పలువురిని మ్మెల్యేగా గెలిపించిన ఘనత మొలుగూరికి ఉంది. పరకాలలో రాజకీయ చక్రం తిప్పగల వ్యక్తిగా ఆయనకు ఉంది. పరకాల అభివృద్ధే తన లక్ష్యం: మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పరకాల అభివృద్ధే తన లక్ష్యం పని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన అనంతరం మొలుగూరి బిక్షపతి మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేతలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రచించిన దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### పరకాల నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



పరకాల, ఫిబ్రవరి16, సూర్య న్యూస్:భారత రాజ్యాంగాన్ని రచించిన దేవుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని చిలకల శ్రీనివాస్, బండి మొగిళి, మచ్చ దేవేందర్, కొడపాక రాజయ్యలు అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో బొచ్చు దిలీప్ అధ్యక్షతన పరకాల నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా చిలకల శ్రీనివాస్, బండి మొగిళి, మచ్చ దేవేందర్, కొడపాక దిలీప్ల హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులందరూ ఐక్యతతో ఉంటే అన్ని సాధించుకోవచ్చునన్నారు. సమావేశంలో దళత సంఘాల నాయకు లు పాల్గొన్నారు.

